# చిలిపి మొగుడు!

పెళ్లి చూపులనాడే తనను ఎవరూ గమనించని సమయం చూచి నావైపు తలతిప్పి నాముఖంలోకి దృష్టి నిలిపి కన్ను గీటిన ఘనడు! హమ్మయ్య! అయితే ఇంకేం... నేను అతగాడికి నచ్చినట్టే అని తీర్మానించుకోలేక తప్పలేదు. సానుకూల సంకేతం ఇచ్చినందుకు నా తనువు మనసు తెగ మురిసింది

కాబోయే శ్రీవారికి ఈపెడబుద్ధేంటి చెప్మా అనుకోలేదు. పైపెచ్చు పరవశించాను. ఆయన పెదాలపై నవ్వు నన్ను కట్టిపడేసి ఉక్కిరి బిక్కిరి చేసింది! కాదు... కాదు... కొండ చిలువలాగ నో..నో..నో.. అనకొండలా నన్ను చుట్టేసుకున్న ఫీలింగ్ నాకు తృప్తి నిచ్చింది.

మా పెళ్లి చూపుల సరసం అక్కడున్న ఏ ఒక్కరికీ అర్థం కాకపోవటంతో వెర్రి ముఖ వేయటం నేను గమనించకపోలేదు.

అమ్మో! ఈ సరసుడితో సంసారం చేయటం కష్టమే అన్పించిందాక్షణంలో! ఇలాంటి చిలిపి భర్త నన్నే క్షణంలోనైనా ఇబ్బందులు పాలు చేసేస్తాడు అన్పించింది! ప్రతి రాత్రీ వసంతరాత్రిని చేసి కంటి మీద కునుకు లేకుండా చేయడు కదా? ఆఫీసుకు వెడితేనే నాకు రెస్ట్. ఇలాంటి వాళ్లు డేంజరే సుమా!

మెళ్లో తాళి కట్టే సమయంలో మెడపై ముని వేళ్లతో గిచ్చటం... నడుముకు దర్భతాడు చుడుతూండగ చక్కిలిగిలి పెట్టి కవ్వించటం వంటి చిలిపి చేష్ఠలు నన్ను కలవరపరిచినయ్. మొగుడు సార్వాడు మొత్తానికి ఘటికుడే అన్పించింది.!

పురోహితుడు... పానకం బిందెలో మెట్టెలు.. బంగారు ఉంగరం పడేసి మమ్ముతీయమనప్పుడు... ఇద్దరం ఒకేసారి చేతులు జొప్పించినా.. బిందెలో వున్న నా చేతిని శ్రీవారు గిల్లి మొత్తానికి రెండు ఐటమ్స్ ఆయనే బైటికి తీసేసి గర్వంగా నాకేసి చూచినప్పుడు సిగ్గుతో తలదించుకోక తప్పలేదు. ఆయన గిచ్చినా నొప్పి అన్పించకపోగా అదొక తీయని బాధగా ఫీలయాను. చక్కిలిగిలి పెట్టి ఆలింగనం చేసుకున్నంత థ్రిల్... ఆనందం సునామీలా నా మనసులో ఎగిసిపడింది.

పెళ్లి రోజునే శోభనం అరేంజ్ చేయటంతో ఆయనేమో సంబరపడుతున్నా... నాకేమో లోలోన భయం... బిడియం కంగారు పెట్ట సాగినయ్.

నేను రూమ్‌లోకి పాలగ్లాతో ఎంటరైనప్పటి నుండి అడుగులో అడుగేస్తూ పందిరి మంచం చేరే వరకు ఏం జరుగుతుందో ఏమోనని అదిరిచచ్చాను.!

సగం పాలు ఆయన తాగి సగం నన్ను తాగమంటూ గ్లాసు పెదాలకు తాకించిన క్షణంలో నేను పరవశించిపోయాను. శ్రీవారి చిలిపి చేష్ఠలు ఒకటా... రెండా?... ఛీ! చెప్పటానికే సిగ్గనిపిస్తుంది. ఒకటే కవ్వింపు... నవ్వింపు! బొత్తిగా సిగ్గులేని మనిషేమీటీయన? తెల్లవార్లూ గిచ్చుడు... గిల్లుడు తో కంటిమీద కనుకు లేకండా చేశాడు! ఒక రోజులోనే నన్ను యాపిల్ కాయలాగ కొరుక్కుతినెయ్యాలనే ఆబతనం ఆయనలో దాగివుండటం గమనించాను.

తెల్లారి... ఆఫీసుకెళ్లొస్తానని చెప్పి స్కూటర్ ఎక్కేడన్నమాటే గానీ... చూపులన్నీ నామీదే! ధ్యాసంతా నాపట్లే! స్టార్ట్ చేసిన స్కూటర్ ఇంజన్ ఇఫ్ చేసి ఏదో మర్చిపోయిన వాడిలా అమాయకంగా ముఖం పెట్టి ఛటుక్కున ఇంట్లోకొచ్చి నన్ను బెడ్‌రూమ్‌లోకి లాక్కెళ్లి తిక్కవేషాలు! అబ్బ నచ్చ చెప్పలేక నా చావుకొచ్చింది.
శ్రీవారి కొంటె చూపు... అల్లరి ఏకమైన క్షణంలో ఇక సందడే సందడి!

రెండవ రోజు రాత్రి బెడ్ మీద పడుకున్న వాడల్లా అమాంతం నన్ను మీదికి లాక్కుని... నన్నాక్రమించి... ఆరబోసిన అందాలను తదేకంగా చూస్తూ తదాత్మ్యయం చెంది ఓహాట్ కిస్ లాగించి 'నాలో ఒక చిలిపి కోరికవుందోయ్...' అన్నారు.

'అబ్బా!... నన్ను వదలండి.. వూపిరాడటం లేదు. మీది మరీ ధూతరాష్ట్ర కౌగిలి... ఇలా అయితేనే చచ్చిపోతాను మహానుభావా?...' పెనుగులాడుతూ గింజుకున్నాను.

'నువ్వు యస్సంటే గాని వదిలేది లేదు....' ముద్దుల వర్షం కురిపించాడు.

'మీ కోరికేందో చెప్పండి మహాశయా.. నా వూపిరి ఆగిపోయేట్టుంది.... ఏంటి మరీమొరటు చేష్ఠలు...' వుడుంపట్టు విడిపించుకుని మొత్తానికి దూరంగా జరిగాను.

'చెప్పనా... చెప్పనా...'

'అబ్బవూరించకండి! అదేదో త్వరగా చెప్పెయ్యండి...'

'చెప్పేక నువ్వు ఇదేం కొరిక ఛండాలంగా అనకూడదు! భార్యా భర్తల మధ్య ఛండాలమనుకోవటం నీ అమాయకత్వం... సో... చెప్పేమంటావా మరి.. చెప్పేస్తున్నాను. నీ చెవిలో రహస్యంగా చెప్తాలే... ఏం?-' మళ్లీ నన్ను మీదికి లాక్కుని

నన్ను వివస్త్రను చేసే ప్రయత్నాన్ని అడ్డుకున్నాను. ఇంకానయం గదిలో జీరో బల్బ్ తప్పించి లేకపోవటంతో సరిపోయింది.

దూరంగా జరిగి మంచం దిగబోతూండగా నా చీరె సంపూర్ణంగా వూడపోయి శ్రీవారి చేతికొచ్చింది.

'దుశ్శాసనుడిలా ఏమిటి మీరు? నా వంటి మీద నూలు పోగు లేకుండా చేయటం దుర్మార్గం! పెద్ద లైటు వుండి వున్నట్టయితే సిగ్గుతో చచ్చిపోయేదాన్ని...' నా అయిష్టతను ప్రదర్శించాను.

'ఇదిగో... ఇలా దగ్గరకురా చెప్తాను...' చేయి పట్టుకు గుంజారాయన.

'మీరేం చెప్పనక్కర్లేదు...'

'ఆలోచించుకో! మొగుడి కోరిక కాదని తీర్చకుంటే నువ్వే నష్టపోగలవ్...'

రూమ్ ఫ్రెష్‌నర్ స్ప్రే చేయడంతో శరీరం మత్తెక్కుతోంది. సెంటు వాసనల గుబాళింపు నన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. కోరిక కాదని మొండిగ వ్యవహరిస్తే తర్వాత పరిణామాల ప్రభావం ఎలా వుంటుందోనే భయం. నన్ను కంగారుపెడుతోంది.

'నువ్విప్పుడు పాలరాతి బొమ్మలా వున్నావ్. వరల్డ్ బ్యూటీ రేంప్ మీద క్యాట్ వాక్ చేసినట్టు నువ్వు నడవాలి!...' ఇప్పుడు ఏం?

'నో! నేను చెయ్యలేను బాబు... నాకేదోగా వుంది.'

'ఇక్కడ నువ్వు నేనేగా?-'

'చాల్లెండి!'

'ఇదిగో ఈనాన్ కో ఆపరేషన్ నాకు నచ్చదు! నా బుగ్గలు సాగదీస్తూ చిరు కోపంతో మాట్లాడాడు శ్రీవారు.

భర్త శాడిస్ట్ కాదు కదా? అనుకుంటూ చీరెలాక్కుని కట్టుకున్నాను.

శ్రీవారిని కంట్రోల్లో వుంచాలనే ప్రయత్నంలో నేను కొంచెం స్ట్రిక్ట్‌గా వుండాలనే నిర్ణయించుకున్నాను.

× × × × ×

నేను శృంగారానికి... సరసానికి దూరంగా వుండటం శ్రీవారికి బొత్తిగా నచ్చలేదు. శ్రీనాథ్ కలవరపడ్డాడు! మనసులో కోర్కెలను ఆలోచనలను అణుచుకోలేపోతున్నాడు. తనూ బలవంతం చేయటానికి వెనక్కి తగ్గాల్సివచ్చింది.

ఆఫీసు నుండి వచ్చీ రాగానే 'నీలిమా డియర్.. మనం రేపు గోవా ట్రిప్ వెడుతున్నాం గెట్ రెడీ.... టిక్కెట్స్ కూడా తెప్పించాను....' అన్నాడు శ్రీనాథ్.

'మీరు డ్రెస్ మార్చుకుని ఫ్రెష్ అవండి... ఈలోపు కాఫీ రెడీ చేస్తాను...'

'ఎప్పుడూ ఈరొటీన్ డైలాగులేనా?- ఇంతకూ నా ప్రపోజల్‌కి నీ రిప్లై ఇవ్వనేలేదు...' టైనాట్ లూజ్ చేస్తూ అడిగాడు.

అవుననటం తనకిష్టం లేదు.... 'నో' అంటే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో అనే భయం.

'నీలూ! లైఫ్ ఎంజాయ్ చెయ్యాలోయ్. ఈ వయసులో దేనికి 'నో' అనుకోకూడదు డార్లింగ్....'

ఓ క్షణం ఆలోచించి 'ఏమోనండి... మీ టేస్ట్ నాకు నచ్చటం లేదు...' అనేశాను.

'స్టాపిట్! ఓవర్‌గా వాక్కు! ఈ వయసులో ఇలాంటి అభ్యంతరాలు అవసరమా? డోన్ట్ బీ ఫూలిష్!... నన్ను రెచ్చగొట్టద్దు! స్వరంలో సీరియస్‌నెస్ గోచరించింది.'

'నాకు వంట్లో బాగోలేదు...'

'నో! నువ్వు రాకపోవటానికి అదొక వంక.. అవునా?'

'మీరెలా అనుకున్నా సరే! నేను గోవా రాలేను సారీ!- పుట్టింటి కెళ్లాలని వుంది. ఐవాంట్ టు గో...'

'నీకు పిచ్చిపట్టింది'

'డోన్టాక్ రబ్బిష్!'

'పుట్టింటికెళ్లి ఏం చేస్తావోయ్?-'

'మళ్లీ తిరిగిరాను...'

'ఆ తర్వాత సన్యాసిని అవుతావా?- మతం పుచ్చుకుని 'నన్' గ మారతావా?- చూడూ... వైవాహిక జీవితం పట్ల ఎన్నో ఆశలు పెట్టుకున్నాను. నన్ను డిజపాయింట్ చేయటం నాకు నచ్చలేదు..'

'సారీ! మీకు నచ్చేట్టునే నడుచుకోలేను.. మీ విపరీత కోరికలు తీర్చలేను. అలాంటివి నాకిష్టముండదు. సెక్స్ భార్యాభర్తల నడుమ అత్యంత సున్నితమైన

అంశం! మోటు సరసం భరించలేను...'

'ఓసి నారౌడీ పెళ్లామా?.. నిన్నంత తేలిగ్గా దూరం చేసుకునేటంత వెర్రివాడిని కాదు. ఐ లైక్ యు... ఐ లవ్ యూ...'

నెత్తిన జీలకర్ర బెల్లం పెట్టించుకుని మెడలో పసుపు తాడు కట్టించుకున్నంత మాత్రాన ఆడది భర్తకు స్లేవ్ కాదు. పురషాహంకారంతో బల ప్రయోగం చేస్తే... అదివైవాహిక జీవిత మన్పించుకోదని నా అభిప్రాయం!

అమ్మ రాక్షసీ! నీలో చాలా మేటరుందే?... అనేసి మనసులో అనుకుని 'దెన్!... నీ మనసు నొప్పించినందుకు సారీ డియర్!...' ఓ మెట్టు దిగి మాట్లాడాడు శ్రీనాధ్.

పాపం! పూర్ హజ్బెండ్!... నిజంగానే భయపడినట్టున్నాడు. తెగించి సారీ చెప్పేశాడు. ఇంకా మొగుడ్ని బాధించటం... వేధించటం ధర్మం కాదన్పించింది! ఒక్క 'జలక్'తో సెట్టయినాడు.

'ఒరే నాధా... మైడియర్ శ్రీనాధా!- ఇప్పుడు నువ్వు నాకు నచ్చావ్. నాలో మాత్రం కోరికల్లేవా? మనం భార్యా భర్తలం! విరోధులం కాదు. ఒకరినొకరు అర్థం చేసుకుంటే జీవితాలు సుఖమయమే...' గభాలున శ్రీనాధ్‌కు దగ్గరై కౌగిలించుకున్నాను.

నా చర్యకు ఐస్‌ముక్కలా కలిగిపోయిన శ్రీనాధ్‌కి నోట మాటకరువైంది.

గోవా వెళ్లాలనే నీ చిలిపి ఆలోచన వెనుక అంతార్యాన్ని గ్రహించేను డియర్. ఐయామ్ రెడీ!

ఎంత డ్రామా ఆడేవే పెళ్లామా? ఏమో అనుకున్నాను. నీకూ సరసం బాగా తెల్సు! నువ్వు లేడీవీకాదు... మాయలేడివి!... ఇంకా అనేకం ఆలోచిస్తూ నాచెయ్యి పట్టుకు లాక్కెళ్లి 'అసలే ఆకలిగా వున్నాను.. నీపని పడతానుండు కసితో బెడ్ మీదికి నెట్టి చెడుగుడు ఆడేశాడు శ్రీనాధ్..

'ఎంతహాయి ఈ...రేయి' సినిమా పాట టీ.వీలో హృద్యంగవిన్పిస్తోంది.

గోవా ట్రిప్ వెనకాల నీ చిలిపి ఆలోచన్లేమిటో గ్రహించలేననుకోకు శ్రీవారూ... శ్రీనాధ్ కౌగిట్లో వొదిగి పోతూ నలిగిపోతూ అనుకున్నాను!!

(సమాప్తం)